www.siridaily.com
RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్తపత్రిక

బుధవారం
25-03-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 94

MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 11

## డంపింగ్ యార్డ్‌ను పూడ్చిన పాలకమండలి

- దేవాలయ భూమి ఆక్రమణకు గురి కాలేదు
- త్వరలోనే మళ్లీ సర్వే చేయిస్తాం
- ఆలయ కమిటీ చైర్మన్ అక్కపల్లి రాంరెడ్డి

సిరి ఎఫెక్ట్



2



# నాలాను మింగుతున్న కబ్జారాయుళ్ళు!

### చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

- బ్రిడ్జి పనులు ఆలస్యం... కబ్జాదారులకు అవకాశం
- ఫిర్యాదులు చేసినా స్పందించని అధికారులు
- రాజకీయ నేత పేరు చెప్పి బెదిరింపులు
- భయాందోళనలో కాలనీవాసులు

4

**10 మీటర్ల వెడల్పు నుంచి 2 మీటర్లకు కుంచించుకుపోతున్న కాలువ**

అధికార దర్పం...అధికారుల అవినీతి...వెరసి చెరువు లు, కాలువలు, నాలాలు కబ్జాలకు గురవుతున్నాయి. అడ్డూ అదుపులేని ఆక్రమణలతో బఫర్ జోన్‌లు కనుమరుగవుతున్నాయి. కాసుల కక్కుర్తితో రియల్టర్లు గీస్తున్న మ్యాపుల్లో నాలాలు కనుమరుగవుతుంటే వానాకాలంలో సామాన్య జనం కన్నీటి సుడిగుండంలో మునిగిపోతున్నారు. రామచంద్రాపురం మండ లంలో ప్రధాన నాలా ఆక్రమణకు గురవుతోంది.. ఇందుకు అధికారులతో పాటు ఓ రాజకీయ నేత అండదండలు మెండుగా ఉన్నట్లు తెలుస్తోంది. కబ్జా దారుడు యథేచ్ఛగా నాలాలో మట్టితో నింపి కబ్జాకు పాల్పడుతున్నాడు. రోజురోజుకు నాలా కుచించుకు పోతుంటే అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. పది మీటర్లు ఉండాల్సిన నాలా రెండు మీటర్లకు తగ్గిందని దీంతో వానాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

- రామచంద్రపురం,(సిరిన్యూస్)

# అధికారుల హైడ్రామా!

- ప్రజాభిప్రాయానికి వచ్చి వెనుదిరిగిన అదనపు కలెక్టర్
- గ్రామస్తులను బంధించి ప్రజాభిప్రాయ సేకరణ
- అధికారులు, నేతల చేష్టలపై మండిపడ్డ జనం
- యాజమాన్యం అణచివేతపై నిప్పులు చెరిగిన ప్రజలు
- గ్రామస్తులపై హుకుం.. క్రషర్లకు భారీ బందోబస్తు
- అధికారులు, స్థానిక నేతలు అమ్ముడుపోయారని విమర్శలు
- ప్రజాభిప్రాయ సేకరణలో ఎన్జీవోల ఆందోళన


5



జిన్నారం, మార్చి 24(సిరిన్యూస్) : సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం మాదారం గ్రామ సమీపంలోని సర్వే నంబర్ 210 లో చేపడుతున్న కంకర అక్రమ క్వారీ లను రద్దు చేయాలని గ్రామస్తులంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్వారీల వల్ల పర్యావరణం, ఆరోగ్యం దెబ్బతింటుందని అధికారులకు గ్రామస్తులు తెలిపిన ప్రజాభిప్రాయ సేకరణ కొనసాగించారని మీడియా ముందు మొరపెట్టుకున్నారు. 20 ఏళ్ళుగా ఉన్న క్రషర్లు, క్వారీ లతో నానా ఇబ్బందులు పడుతున్నామని అధికారుల ముందు భోరున విలపించినా పట్టించుకోవడంలేదని, యధావిధిగా ప్రజాభిప్రాయ సేకరణ కొనసాగించారని మండిపడ్డారు.



సిరి ఎఫెక్ట్



నిర్మాణంలో జాప్యం విద్యార్థులకు శాపం

5

# దౌల్తాబాద్ హైస్కూల్ కు మహర్దశ

- పాత భవనం కూల్చివేత

హత్నూర, మార్చి 24(సిరిన్యూస్) : విద్యార్థుల సౌకర్యార్థం స్వచ్ఛంద సంస్థ నిధులను ఏర్పాటు చేసి భవన నిర్మాణం చేపట్టడానికి తోడ్పాటు అందిస్తే అధికారుల నిర్లక్ష్యం విద్యార్థులకు శాపంగా మారింది. ఈ విషయాన్ని సిరి దినపత్రిక ఈనెల 18న నిర్మాణంలో జాప్యం..విద్యార్థులకు శాపం అనే శీర్షికన ప్రచురించిన కథనానికి అధికారులు కదలివచ్చారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

- నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యం
- లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలి
- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

2



# డంపింగ్ యార్డ్‌ను పూడ్చిన పాలకమండలి


- దేవాలయ భూమి ఆక్రమణకు గురి కాలేదు
- త్వరలోనే మళ్లీ సర్వే చేయిస్తాం
- ఆలయ కమిటీ చైర్మన్ అక్కపల్లి రాంరెడ్డి

**రామాయంపేట, మార్చి 24 (సిరిన్యూస్)** ఆలయ భూమిని ఆక్రమించుకుని డంపింగ్ కేంద్రంగా మార్చిన విషయంలో ఆలయ పాలకమండలి సభ్యులు స్పందించారు. *సిరి* దినపత్రికలో మంగళవారం *ఆలయ భూముల్లో డంపింగ్ యార్డ్*.. అని శీర్షికన వచ్చిన కథనానికి కమిటీ సభ్యులు తీవ్రస్థాయిలో స్పందించారు. ఆలయ భూమిని ఆక్రమించుకొని డంపింగ్ కేంద్రంగా మార్చిన మామిడి జ్యోతి కన్వెన్షన్ హాల్ గురించి వచ్చిన కథనానికి దేవస్థానం కమిటీ చైర్మన్ అక్కపల్లి రామ్ రెడ్డి సత్వరం స్పందించారు. భక్తికి, పవిత్రతకు నెలవైన దేవాలయ భూములు ఇప్పుడు కొందరి స్వార్థానికి, కక్కుర్తికి బలైపోతున్నాయన్న విషయాన్ని సిరి పత్రిక తెలియజేసింది. మెదక్ జిల్లా నిజాంపేట మండలం చెల్మెడ గ్రామపంచాయతీ పరిధిలోని రామాయంపేటసిద్దిపేట 765డిజి హైవే పక్కన ఉన్న 'మామిడి జ్యోతి కన్వెన్షన్' ఫంక్షన్ హాల్ యాజమాన్యం నిబంధనలను తుంగలో తొక్కుతూ పక్కనే ఉన్న తిరుమలయ్య స్వామి దేవస్థాన భూమిని కలుషితం చేస్తున్న విషయాన్ని సిరి పత్రిక తెలియపలిచింది. తిరుమలనాథ స్వామి దేవస్థానానికి ఉన్న వందలాది ఎకరాల భూమిపై కొందరు వ్యక్తులు కన్నేశారు. ఇందులో భాగంగానే కన్వెన్షన్ హాల్‌లో జరిగే వివాహాలు, శుభకార్యాలకు సంబంధించిన వ్యర్థాలను పారబోయడానికి ఈ పవిత్ర భూమినే వేదికగా చేసుకున్నారు. శుభకార్యాల అనంతరం మిగిలిపోయిన కుళ్ళిన ఆహార పదార్థాలు, మాంసం వ్యర్థాలు, ప్లాస్టిక్ పూలు మరియు ఇతర చెత్తాచెదారాన్ని ఆలయ దేవాదాయ ,ధర్మాదాయ శాఖ భూమిలో పడేస్తూ పర్యావరణాన్ని, ఆధ్యాత్మికతను దెబ్బతీస్తున్న విషయాన్ని పాఠకులకు తెలియజేసింది. వ్యర్థాలను డంపింగ్ యార్డుకు తరలిస్తే ఖర్చవుతుందని భావించిన యాజమాన్యం, ప్రహరీ గోడ పక్కనే ఉన్న దేవాలయ స్థలంలో పెద్ద బావి లాంటి గుంతను తవ్వింది. కూలీల ద్వారా దర్జాగా మాంసం వ్యర్థాలను, చెత్తను ఆ గుంతలో వేస్తూ పైన మట్టి కప్పేస్తూ ఆ ప్రాంతాన్ని ఒక అనధికారిక డంపింగ్ యార్డ్‌గా మార్చేశారు. అడిగే వారు లేకపోవడంతో వీరి ఆగడాలకు అడ్డులేకుండా పోయింది. ఇదే విషయాన్ని సిరి కథనం తెలియజేసింది. యాజమాన్యం నిర్లక్ష్య సమాధానం చెప్పడంతో చెత్త డంపు వెలుగులోకి వచ్చింది. మంగళవారం నాడు దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ అక్క పల్లి రామ్ రెడ్డి, డైరెక్టర్ లు బాజ రమేష్, కాకి రాజయ్య, చాట్లపల్లి ఎల్లా గౌడ్, ఆలయ ప్రధాన పూజారి వెంకట రామ్మోహన్ శర్మ లు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మామిడి జ్యోతి కన్వెన్షన్ యాజమాన్యం దేవాలయ భూమిలోనే గుంతలు తవ్వి డంపుగా మార్చారని తెలిపారు. సిరి పత్రికలో కథనం రాగానే వెంటనే స్పందించి అట్టి దంపు గుంతను పూడ్చివేసామని, అక్కడ ఉన్న చెత్తాచేదారన్నీ పూర్తిగా తీసి వేయించినట్లు వారు తెలిపారు. తమ పాలక మండలి వచ్చినప్పటి నుంచి దేవాలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు. దేవాలయం భూమిని ఎవరు ఆక్రమించుకోలేదనీ, త్వరలోనే మళ్లీ సర్వే చేయించి, ఒకవేళ దేవాలయ భూమి ఆక్రమణకు గురైతే, అట్టి భూమి ని స్వాధీనం చేసుకుంటామని వారు తెలిపారు. ఏది ఏమైనా దేవస్థానం భూమిలో డంపింగ్ యార్డు ను క్లోజ్ చేసినందుకు సహకరించిన సిరి పత్రికకు భక్తులు ,ప్రజలు అభినందనలు తెలిపారు.







# రాజీయే రాజమార్గం

- మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి
- జిల్లా ఎస్పీ.డి.వి.శ్రీనివాస రావు

**మెదక్: మార్చి, 24(సిరిన్యూస్)** ఈ నెల 28వ తేదీన నిర్వహించనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు,తెలిపారు. ఈ లోక్ అదాలత్ ద్వారా పెండింగ్‌లో ఉన్న వివాదాలను సులభంగా, వేగంగా పరిష్కరించుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ఎస్పీ గారు మాట్లాడు తూ, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన, కుటుంబ పరమైన వివాదాలు, వైవాహిక సమస్యలు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ వంటి కేసుల్లో ఇరువర్గాలు పరస్పరం చర్చించుకుని రాజీకి రావచ్చని తెలిపారు. దీని ద్వారా కోర్టు విచారణలు, దీర్ఘకాల న్యాయ ప్రక్రియల వల్ల కలిగే ఇబ్బందులను నివారించవచ్చన్నారు. చిన్న చిన్న వివాదాలపై కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు వృథా చేసుకోవడం కంటే రాజీ ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడం ఉత్తమ మార్గమని ఆయన సూచించారు. "రాజీయే రాజమార్గం" అని పేర్కొంటూ, జుడీషియల్ శాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. జిల్లాలోని పోలీస్ అధికారులు, కోర్టు విధుల్లో ఉన్న సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి, ఇరువర్గాలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. తమ కేసుల్లో రాజీ కావాలనుకునే వారు సమీప పోలీస్ స్టేషన్ లేదా సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు త్వరితగతిన, తక్కువ ఖర్చుతో న్యాయం లభిస్తుందని ఎస్పీ తెలిపారు.



## మంచినీటి సమస్య పరిష్కారానికి

# చర్యలు తీసుకుంటాం

**గుమ్మడిదల, మార్చి 24 (సిరి న్యూస్):** గుమ్మడిదల పుర పాలక సంఘం పరిధిలోని 13వ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామని కౌన్సిలర్ ముదుచింతల నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం వార్డులో పర్యటించిన ఆయన ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు ముఖ్యంగా మంచినీటి సమస్య తీవ్రంగా వేధిస్తున్నదని తెలిపారు. ఎండాకాలం ప్రారంభమైన నేపథ్యంలో నీటి కొరత మరింత పెరిగే అవకాశముందని, అవసరమైన చోట కొత్త నల్లాలు ఏర్పాటు చేసి సరఫరాను మెరుగుపరచాలని కోరారు. ప్రస్తుతం ఆశించిన స్థాయిలో మంచినీటి సరఫరా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. అలాగే ప్రాథమిక పాఠశాల ప్రాంతం నుండి వార్డులోకి వెళ్లే రహదారి దెబ్బతినడంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వాహనాలు రోడ్లపై అక్రమంగా నిలపడం వల్ల పెద్ద వాహనాలు తిరగడానికి సమస్యలు ఎదురవుతున్నాయని కౌన్సిలర్ దృష్టికి తీసుకువచ్చారు. అంతర్గత వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని, ప్రధాన రహదారి నుండి ఏకలవ్య విగ్రహం వరకు రోడ్డు మరమ్మత్తులు చేయాలని కోరారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ముదుచింతల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ వార్డులో ఉన్న ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. మంచినీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు తీసుకుంటామని అవసరమైన చోట నల్లాల ఏర్పాటు, నీటి సరఫరా పటిష్టం చేయడానికి అధికారులతో చర్చలు జరుపుతామని అన్నారు. రహదారుల అభివృద్ధి, సీసీ రోడ్ల నిర్మాణం వంటి పనులను ప్రాధాన్య క్రమంలో చేపడతామని వెల్లడించారు. ప్రజల సహకారంతో వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. ఈ పర్యటనలో మద్దెటి మల్లేష్ యాదవ్, బాల్‌రాజ్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ రెడ్డి, పురపాలక సంఘం సిబ్బంది ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆటో వాలాను ఆదుకోరా?

- దిన దిన గండంగా.. బతుకు బండి
- రోజంతా ఆ కష్టపడిన పూట గడవని దయానియస్థితి
- ప్రభుత్వమే ఆర్థికంగా ఆదుకోవాలి అని
- రాష్ట్ర ప్రభుత్వానికి ఆటో డ్రైవర్ల విజ్ఞప్తి



**వెల్దుర్తి,మార్చి 24, (సిరి న్యూస్):**రాష్ట్ర ప్రభుత్వం మహిళ సంక్షేమంలో భాగంగా వారికి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. అయితే మహిళలకు లబ్ది చేకూర్చే ఉచిత బస్సు పథకం.. పరోక్షంగా ఆటో డ్రైవర్ల ఉపాధిని దెబ్బతీసింది. ప్రయాణానికి ఆటోలను వినియోగించే మహిళలు. ఉచితం కావడంతో బస్సు ప్రయాణానికి మొగ్గు చూపుతున్నారు. దీంతో రోజంతా కష్టపడినా పూట గడవని దయానియస్థితిలో ఆటో డ్రైవర్లు బతుకులు వెళ్లదీస్తున్నారు. వాస్తవానికి ఉచిత బస్సు పథకం కారణంగా ఆటో డ్రైవర్లకు నష్టం కలుగుతుందని భావించిన రాష్ట్ర ప్రభుత్వం వారికి ఏడాదికి రూపాయలు 12,000 అందిస్తామని హామీ కూడా ఇచ్చింది కానీ ఆ హామీ కార్యరూపం దాల్చలేదు. ఉచిత బస్సు ప్రయాణ విధానంతో దెబ్బతిన్న ఆటో డ్రైవర్లు తమ జీవనోపాధిని కాపాడుకోవడానికి వార్షిక ఆర్థిక సహాయం అందించాలని తెలంగాణ ఆటో డ్రైవర్లు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వేలది కుటుంబాలు మనుగడ కోసం పోరాడుతున్నప్పటికీ ప్రభుత్వ హామీ మాత్రం ఇప్పటికీ కాగితాలకే పరిమితమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన రూపాయలు 12,000 వార్షిక సహాయాన్ని వెంటనే విడుదల చేయాలని తెలంగాణలోని యూనియన్లు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నాయి. అయినా ఇప్పటికీ ప్రభుత్వం మాత్రం కనికరించలేదు. వెల్దుర్తి ఉమ్మడి మండలంలో సుమారు 500 ఆటో డ్రైవర్లు రోజువారి గా జీవితం గడుపుతున్నారు. వారికి సరైన ఉపాధి లేక నెలవారి ఫైనాన్స్ కూడా కట్టడానికి ఇబ్బందిగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజువారి వేతనం కింద కనీసం వారికి రెండు నుంచి 300 రూపాయలు కూడా రావడం లేదని కొంతమంది ఆటో డ్రైవర్లు ఆటోలను అమ్మేసి ఊరు విడిచి పట్టణానికి బతుకుదెరువు కోసం పోయారని వెల్దుర్తి మండల ఆటో యూనియన్ ప్రెసిడెంట్ వీర గౌడ్ అన్నారు.


## సంక్షోభంలో ఆటో డ్రైవర్ల జీవితాలు

'తెలంగాణ ప్రభుత్వం వాగ్దానం చేసిన ఆర్థిక సహాయాన్ని వీలైనంత త్వరగా విడుదల చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం. ఆర్థిక సహాయం లేకుండా వేలాదిమంది డ్రైవర్లకు మనుగడ అసాధ్యంగా మారింది'అని వెల్దుర్తి మండల ఆటో డ్రైవర్, కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి,లు వాపోతున్నారు. 'మా ఆదాయాలు పడిపోతున్నాయి, అప్పులు పెరుగుతున్నాయి, పరిస్థితి రోజురోజుకు దిగజారుతోంది.అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ అంతటా ఆటో డ్రైవర్లు జీవనోపాధికి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నామని చెబుతున్నారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమల్లోకి తీసుకురావడంతో వల్ల ఆటోవాలా ల రోజువారి ఆదాయం తగ్గింది. చాలామంది పేదరికంలోకి నెట్టింది. ఈ నష్టాలను పూడ్చడానికి తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మాత్రం ఇంకా నెరవేరలేదు. వెల్దుర్తి ఉమ్మడి మండలంలో సుమారు 300 కుటుంబాలు ఈ వృత్తిపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి ఉన్నారు. అయినప్పటికీ, వారికి ఈ ఎస్ ఐ, పిఎఫ్ వంటి సం. పరిస్థితిని మరింత దిగజార్చి విధంగా ఇంధన ధరలు, జీవన వ్యయం విపరీతంగా పెరిగినప్పటికీ, చార్జీలు మాత్రం ఇప్పటికి కనీసం రూపాయలు 20 కిలోమీటర్ల కు రూ.12 గాని ఉంది. చాలామంది డ్రైవర్లు ఇప్పుడు నెలకు రూ. 8000 నుంచి రూ. 10000 వరకు మాత్రమే సంపాదిస్తున్నారు. ఇంటి కిరాయి, కిరాణా సామాగ్రి, పిల్లల పాఠశాల ఫీజులు వంటి ప్రాథమిక అవసరాలను తీర్చడానికి కూడా వారి ఆదాయం సరిపోవడం లేదు. వాహనాలను అద్దెకు తీసుకునేవారు మరింత దారుణమైన పరిస్థితిలో ఉన్నారు రోజుకు రూ.200 నుంచి రూ.300 వరకు ఆటోకు కిరాయి చెల్లిస్తున్నారు. ఈ గణాంకాలాన్ని ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సంక్షోభం స్థాయిని వెల్లడిస్తున్నాయి. ,'మేము రోజుకు 10 నుండి 12:00 పని చేస్తాం, కానీ ఇప్పటికీ మా జీవితాలు మారలేదు 'అని ఆటో డ్రైవర్లు ఆవేద వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఆటో డ్రైవరు నాదుకోవాలని ఆటో డ్రైవర్ల యూనియన్లు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# భూ భారతి దరఖాస్తులపై తహసిల్దార్లకు చిత్తశుద్ధి ఉండాలి అవసరం

- రెవెన్యూ శాఖ అధికారులు పారదర్శక పాలన కోసం పనిచేయాలి
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ ప్రతినిధి,మార్చి24:సిరి న్యూస్** < జిల్లాలో భూభారతి దరఖాస్తుల పరిష్కరించడానికి తాసిల్దారులకు చిత్తశుద్ధి అవసరమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నుండి భూభారతి పెండింగ్ దరఖాస్తులు, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు, ఓటర్ జాబితా తయారీ, ఇతర రెవెన్యూ సమస్యలపై గూగుల్ మీట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. భూభారతి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించడంలో తహసిల్దారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. రెవెన్యూ శాఖలో పారదర్శకత పాలన కోసం అధికారులందరూ పాటుపడాలన్నారు. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు, భూభారతి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించడంలో అలసత్వం వహిస్తే శాఖపరమైన చర్యలకు వెనకాడబోమని తహసీదార్లను ముక్తకంఠంతో హెచ్చరించారు.మండలాల వారీగా భూభారతి, ప్రజావాణి ఎన్ని దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయో వాటన్నింటినీ శాశ్వతంగా పరిష్కరించి ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలన్నారు. ఓటర్ జాబితా తయారీ అన్ని శాఖల సమన్వయం చేసుకొని త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఎదురైతే ఉన్నతాధికారుల దృష్టికి తేవాలని సొంత నిర్ణయాలకు తావు లేదన్నారు. గూగుల్ మీట్లో ఆర్డీవోలు,తాసిల్దార్లు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు









# నాలాను మింగుతున్న కబ్జారాయుళ్ళు!

## చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

- బ్రిడ్జి పనులు ఆలస్యం...కబ్జాదారులకు అవకాశం
- ఫిర్యాదులు చేసినా స్పందించని అధికారులు
- రాజకీయ నేత పేరు చెప్పి బెదిరింపులు
- భయాందోళనలో కాలనీవాసులు

**10 మీటర్ల వెడల్పు నుంచి 2 మీటర్లకు కుంచించుకుపోతున్న కాలువ**

**రామచంద్రపురం, మార్చి 24 (సిరిన్యూస్):** అధికార దర్పం...అధికారుల అవినీతి...వెరసి చెరువు లు, కాలువలు, నాలాలు కబ్జాలకు గురవుతున్నాయి. అడ్డూ అదుపులేని ఆక్రమణలతో బఫర్ జోన్‌లు కనుమరుగవుతున్నాయి. కాసుల కక్కుర్తితో రియల్టర్లు గీస్తున్న మ్యాపుల్లో నాలాలు కనుమరుగవుతుంటే వానాకాలంలో సామాన్య జనం కన్నీటి సుడి గుండంలో మునిగిపోతున్నారు.

రామచంద్రాపురం మండ లంలో ప్రధాన నాలా ఆక్రమణకు గురవుతోంది.. ఇందుకు అధికారులతో పాటు ఓ రాజకీయ నేత అండదండలు మెండుగా ఉన్నట్లు తెలుస్తోంది. కబ్జాదారుడు యథేచ్ఛగా నాలాలో మట్టితో నింపి కబ్జాకు పాల్పడుతున్నాడు. రోజురోజుకు నాలా కుచించుకు పోతుంటే అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. పది మీటర్లు ఉండాల్సిన నాలా రెండు మీటర్లకు తగ్గిందని దీంతో వానాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారే స్థాయిలో నాలా కబ్జాలు జరుగుతున్నా సంబంధిత అధికారుల నిర్లక్ష్యం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. లింగంపల్లి, శ్రీ సాయి నగర్, మయూరి నగర్ ప్రాంతాల నుంచి నక్క వాగులోకి ప్రవహించే ప్రధాన నాలా క్రమంగా ఆక్రమణలకు గురవుతుండటంతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది. శ్రీ సాయి నగర్ కాలనీలో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పనులు ఆలస్యమవుతుండటాన్ని అవకాశంగా మార్చుకుని కొందరు వ్యక్తులు నాలాలోకి మట్టిని పోసి దానిని నింపుతున్నట్లు కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. ఒకప్పుడు సుమారు 10 మీటర్ల వెడల్పుతో ఉన్న ఈ నాలా ప్రస్తుతం కబ్జాల కారణంగా కేవలం 2 మీటర్లకు కుంచించుకుపోతున్నట్లు వారు చెబుతున్నారు.

దీంతో వర్షాకాలంలో కాలనీ మొత్తం ముంపుకు గురయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం పరిస్థితిని మరింత విషమంగా మారుస్తోందని వారు అంటున్నారు.




### రాజకీయ నేత అండతోనే కబ్జా?

నాలాను కబ్జా చేస్తున్న వ్యక్తి నియోజకవర్గంలోని ఓ రాజకీయ నాయకుడి పేరు వాడుకుంటూ కాలనీ వాసులను, అధికారులను బెదిరిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనివల్ల సమస్యను ఎదుర్కొనేందుకు ప్రజలు భయపడుతున్న పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి కబ్జాలను తొలగించి నాలాను పునరుద్ధరించాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నామని శ్రీ సాయి నగర్ కాలనీ ప్రతినిధులు వీరశెట్టి, భాస్కర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి హెచ్చరించారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే నాలా కబ్జాలపై ఇకైనా అధికారులు స్పందిస్తారా? లేక ప్రమాదం జరిగిన తర్వాతే మేల్కొంటారా? అనే ప్రశ్నలు స్థానికుల్లో వినిపిస్తున్నాయి.

# అధికారుల హైడ్రామా!





- ప్రజాభిప్రాయానికి వచ్చి వెనుదిరిగిన అదనపు కలెక్టర్
- గ్రామస్తులను బంధించి ప్రజాభిప్రాయ సేకరణ
- అధికారులు, నేతల చేష్టలపై మండిపడ్డ జనం
- యాజమాన్యం అణచివేతపై నిప్పులు చెరిగిన ప్రజలు
- గ్రామస్తులపై హుకుం...క్రషర్లకు భారీ బందోబస్తు
- అధికారులు, స్థానిక నేతలు అమ్ముడుపోయారని విమర్శలు
- ప్రజాభిప్రాయ సేకరణలో ఎన్జీవోల ఆందోళన

**జిన్నారం, మార్చి 24(సిరిన్యూస్):** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం మాదారం గ్రామ సమీపంలోని సర్వే నంబర్ 210 లో చేపడుతున్న కంకర అక్రమ క్వారీలను రద్దు చేయాలని గ్రామస్తులంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్వారీల వల్ల పర్యావరణం, ఆరోగ్యం దెబ్బ తింటుందని అధికారులకు గ్రామస్తులు తెలిపిన ప్రజాభిప్రాయ సేకరణ కొనసాగించారని మీడియా ముందు మొరపెట్టుకున్నారు. 20 ఏళ్ళుగా ఉన్న క్రషర్లు, క్వారీలతో నానా ఇబ్బందులు పడుతున్నామని అధికారుల ముందు భోరున విలపించినా పట్టించుకోవడంలేదని, యధావిధిగా ప్రజాభిప్రాయ సేకరణ కొనసాగించారని మండిపడ్డారు. సర్వే నంబర్ 210లో గల 27.50 హెక్టార్లలో చేపడుతున్న కంకర క్వారీలను తక్షణమే రద్దు చేయకపోతే గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల ప్రజలందరం కలిసి రాస్తారోకోలు, ధర్నాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టరేట్ ముట్టడిస్తామని గ్రామస్తులు తెలిపారు.

### రాత్రి అయ్యిందంటే చాలు....

అర్ధరాత్రి వరకు కొనసాగుతున్న క్రషర్ల శబ్దాలతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని గ్రామస్తులు వాపోయారు. భారీ శబ్దాలతో గ్రామస్తు లంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్దులు, నిద్ర పట్టక, శబ్ద కాలుష్యంతో ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించకపోవడంతో గ్రామస్తుల్లో ఆగ్రహం మొదలైంది. బ్లాస్టింగ్ ప్రభావంతో నేల నాణ్యత తగ్గిపోతుందని ఆందోళన చెందుతున్నారు. వరి దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతుందని, పంటలపై రాళ్లు పడడంతో పెట్టుబడులు నీటిలో కలిసిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. పెద్ద బండరాలను కెమికల్స్ పోసి బ్లాస్టింగ్ చేయడంతో వ్యవసాయానికి అనుకూలమైన భూములు పనికిరాని స్థితికి చేరుతున్నాయి.

### మద్దతునిస్తూ...చర్యలకు దూరం..

చర్యలు తీసుకోవాల్సిన అధికారులే క్వారీ యాజమాన్యానికి మద్దతు ఇస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బాధితులకు అండగా ఉండాల్సిన వారు యాజమాన్యానికి వత్తాసు పలుకుతున్నారని ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల సమస్యలు మరింత పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్వారీల యాజమాన్యంతో కుమ్మక్కయ్యారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తాయని గ్రామాల ప్రజలు గుసగుసలాడుతున్నారు.

### భారీ బందోబసు మధ్య ప్రజాభిప్రాయ సేకరణ...

క్రషర్ల యాజమాన్యాలకు సలాం కొడుతున్న అధికారులు గ్రామాల ప్రజలను రానివ్వకుండా భయభ్రాంతులకు గురి చేస్తూ అనుకున్న వారితో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాలు నిర్వహించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్రషర్ల వద్ద ఆందోళనకు పోలీసులు నో చెప్పినట్టు హెచ్చరికలు జారీ చేశారు. అనుమతి లేకుండా నిరసనలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. చట్టాన్ని అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించడంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. అంతేగాకుండా క్రషర్ ప్రాంతాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



### వెళ్ళిపోయిన అదనపు కలెక్టర్...

ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ మాధురి హాజరయ్యారు. వేదిక మీదికి చేరుకున్న ఆమె కేవలం ఐదు నిమిషాల్లోనే తిరిగి వెళ్ళిపోయారు. అదనంతరం ఆర్డీవో పాండు, పీసీబీ ఈఈ కుమార్ పాటక్ అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయితే అదనపు కలెక్టర్ వచ్చి ఎందుకు వెళ్ళిపోయారో అర్థంగాని పరిస్థితి నెలకొంది.

### మండిపడ్డ ఎన్జీవోలు ....

పర్యావరణాన్ని భ్రష్టుపట్టిస్తున్న కంకర క్వారీలను తక్షణమే మూసివేయాలని ఎన్జీవో నాయకులు మండిపడ్డారు. ఏపీ, తెలంగాణ ఎన్జీవో అసోసియేన్స్ నుండి తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి. ప్రజాభిప్రాయ సేకరణ రద్దు చేయాలని మండిపడ్డారు. ఎన్జీవో ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి కి కూడా వినతిపత్రం అందించడమే కాకుండా ఈ మెయిల్ చేయడం జరిగిందని అన్నారు. క్రషర్లు గ్రామాలకు 100 మీటర్ల దూరం కూడా లేవని అలాంటప్పుడు ఎందుకు అడ్డుకోవడం లేదని, ఎన్జీవోలు గ్రామస్తులను అడగడం జరిగింది.

### స్థానిక నేతలు అమ్ముడుపోయారు... ప్రేమ్‌కుమార్, మాదారం గ్రామం

అక్రమ క్రషర్ల యాజమాన్యానికి స్థానిక నేతలు అమ్ముడుపోయార పోయారంటూ మాదారం గ్రామానికి చెందిన ప్రేమ్ కుమార్ విమర్శించారు. కంకర క్వారీల యాజమాన్యాల ముడుపులకు అమ్ముడు పోయారని ఆరోపించారు. ప్రజలు, రైతుల జీవితాలతో క్రషర్ల యాజమాన్యాలు చెలగాటమాడుతున్నారని విమర్శించారు. స్థానిక నాయకులు యాజమాన్యానికి వత్తాసు పలుకుతూ మద్దతు ఇస్తున్నారని, గ్రామాల్లో పెరుగుతున్న సమస్యలకు నాయకులే కారణమని ఆరోపించారు. అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ప్రేమ్ కుమార్ డిమాండ్ చేశారు.



# దౌల్తాబాద్ హైస్కూల్ కు మహర్దశ

- పాత భవనం కూల్చివేత

**హత్నూర, మార్చి 24(సిరిన్యూస్) :** విద్యార్థుల సౌకర్యార్థం స్వచ్ఛంద సంస్థ నిధులను ఏర్పాటు చేసి భవన నిర్మాణం చేపట్టడానికి తోడ్పాటు అందిస్తే అధికారుల నిర్లక్ష్యం విద్యార్థులకు శాపంగా మారింది. ఈ విషయాన్ని సిరి దినపత్రిక ఈనెల 18న నిర్మాణంలో జాప్యం..విద్యార్థులకు శాపం అనే శీర్షికన ప్రచురించిన కథనానికి అధికారులు కదలివచ్చారు. హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో ఓసాట్ అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా సుమారు రూ.85 లక్షలు మంజూరయ్యాయి. దీంతో నూతన భవనం నిర్మాణానికి జిల్లా కలెక్టర్ నుంచి కూడా ఉత్తర్వులు జారీ అయినప్పటికీ గ్రామ పంచాయతీ పాలకవర్గం, అధికారుల నిర్లక్ష్యం వల్ల పనులు ప్రారంభం కాలేదు. ఈ విషయంలోనే గత సంవత్సరం సెప్టెంబర్ లో పాఠశాల పురాతన భవనం తొలగింపు గురించి బిట్ల మహేష్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళినా ఎలాంటి చర్యలు చేపట్టలేదు. సిరి దినపత్రిక ఈ విషయాన్ని వెలుగులోకి తేవడంతో మంగళవారం నాడు పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో పూర్తిగా కూల్చివేయడం జరిగింది. దౌల్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీఎం శ్రీ పథకం క్రింద ఎంపికై ఇంటర్ కాలేజీ కూడా పాఠశాలలో నిర్వహించడానికి అనుమతులు వచ్చాయి. కానీ పాఠశాల విద్యార్థులకు సరిపడా గదులు లేనందున వాటి నిర్మాణం కోసం ఓసాట్ సంస్థ ద్వారా పాఠశాలకి నూతన భవన తరగతి గదులు మంజూరైనట్లు బిట్ల మహేశ్ తెలిపారు.


సిరి
నిర్మాణంలో జాప్యం విద్యార్థులకు శాపం
దౌల్తాబాద్ హైస్కూల్‌కు గ్రహణం

- కొత్త భవనానికి స్వచ్ఛంద సంస్థ నిధులు
- అధికారిక అనుమతులు ఉన్నా నిర్మాణంలో జాప్యం
- పాత భవనం కూల్చరు..కొత్తది కట్టరు
- గ్రామ పంచాయతీ నిర్లక్ష్యానికి నిదర్శనం
- జిల్లా కలెక్టర్ పట్టించుకోవాలి

18 Mar 2026 - Page 3
epaper.siridaily.com

**సిరి ఎఫెక్ట్**








# ఆసుపత్రిలో.. అరకొర సేవలు

**ఝరాసంఘం, మార్చ్ 24{సిరిన్యూస్}** ఝరాసంఘం మండలం లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలపై తీవ్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఏదైనా అత్యవసర పరిస్థితులలో చికిత్సకొరకు వెళ్తే సరియైన స్పందన కరువైంది. ఒకప్పుడు ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా సేవలం దించిన ఆసుపత్రి నేడు మాత్రం ఆసుపత్రికి రోగులు ఎందుకోస్తారో అన్నట్లుగా ఆసుపత్రి సిబ్బంది విసుగు చెందుతున్నారు.రాత్రి వేళలో వస్తే మాత్రం సిబ్బంది ని నిద్రలే పెందుకు ఎంతో శ్రమించాల్సిన అవసరం ప్రజలకు ఏర్పడుతుంది.ఒకప్పుడు ఆసుపత్రి ఆవరణ ఎంతో శుభ్రంగా ఉండేది నేడు మాత్రం శుభ్రతలో అంతంతే. ఈ విషయం పై డాక్టర్ రమ్య ను వివరణ కోరగా ఇప్పటి వరకు తమ దృష్టికి ఎలాంటి పిర్యాదులు అందలేదు, ఒకవేళ అలాంటి సమస్యలు ప్రజలకు ఎదురైతే తనకు తెలియపర్చాలని, దురుసుగా ప్రవర్తించిన సిబ్బంది పై చర్యలు తీసుకోవడానికి నేను ముందుంటానని తెలిపారు

### నిద్రలేవని సిబ్బంది

ఒక వారం క్రితం రాత్రి వేళలో ఒక మహిళ కు ఆరోగ్యం సరిగ్గా లేనప్పుడు ఆసుపత్రికి వస్తే తలుపులు మూసుకొని దాదాపు అరగంట వరకు తెరవలేదు.అత్య వసర పరిస్థితులలో అందుబాటులో లేకపోవడం ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతుంది కాబట్టి ఆసుపత్రికి వచ్చిన వారికీ సరియైన వైద్య సదుపాయం లేకపోతె పై స్థాయి అధికారులకు ఆసుపత్రి సిబ్బందిపై ఫిర్యాదు చేస్తామని బీజేపీ జిల్లానాయకులు ఠాకూర్ శ్రావణ్ సింగ్ హెచ్చరించారు.



# సమగ్ర వ్యవసాయంతో రెట్టింపు లాభాల దిశగా రైతులు

- వర్షాధారిత అభివృద్ధి పథకంను పరిశీలించిన జిల్లా కలెక్టర్
- కూరగాయల క్షేత్రాల సందర్శన
- సమగ్ర వ్యవసాయ పద్ధతులపై అవగాహన
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**గుమ్మడిదల, మార్చి 24 (సిరి న్యూస్):** గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామంలో వర్షాధారిత అభివృద్ధి పథకం అమలును జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో సాగుచేస్తున్న కూరగాయల క్షేత్రాలను సందర్శించి, పథకం అమలు తీరును సమీక్షించారు. ప్రత్యేకంగా రైతు కూర్మ కొమురయ్య కూరగాయల పొలాన్ని సందర్శించిన కలెక్టర్, వర్షాధారిత అభివృద్ధి పథకం కింద అందించిన పరిక రాలను రైతులు సమర్థవంతంగా వినియోగిస్తున్నారని తెలుసుకున్నారు. ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు ప్లాస్టిక్ క్రేట్లు, వర్మీ బెడ్స్, తేనెటీగల పెంపకం కోసం బాక్సులు వంటి పరికరాలను ప్రభుత్వం అందజేసినట్లు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ద్వారా రైతులు అధిక దిగుబడులతో పాటు మంచి లాభాలు పొందవచ్చని తెలిపారు. రైతులు సమూహాలుగా ఏర్పడి రైతు ఉత్పత్తి దారుల సంఘాలు ఏర్పాటు చేసుకొని పంటల విక్రయాలు, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్ ను సమిష్టిగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సమీకృతంగా వినియోగించుకుంటే రైతుల ఆర్థిక స్థితి మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి పి. సోమేశ్వరరావు, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఉషారాణి, మండల రెవెన్యూ అధికారి పరమేశ్వర్, ఉద్యాన అధికారులు మౌనిక, అనూష, వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రావు, హెచ్ ఈఓలు విట్టల్, స్వామి, ఏఈ హౌసింగ్, సర్పంచ్ రాణి సురేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.





# అక్రమ ఇసుక డంపులపై తహశీల్దార్ దాడులు

**హత్నూర, మార్చి 24,(సిరి న్యూస్)** అక్రమ ఇసుక నిల్వలపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. మంగళవారం హత్నూర మండలం పన్యాల గ్రామం పరిసర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించిన తహశీల్దార్ ఫర్వీన్ షేక్, బృందం ,పోలీస్ తో కలిసి అక్రమంగా నిల్వచేసిన మొత్తం 32 ఇసుక కుప్పలను గుర్తించి సీజ్ చేశారు. ఇటీవల కాలంలో మంజీరా నది పరివాహక ప్రాంతాల్లో అక్రమ ఇసుక రవాణా పెరుగుతున్న నేపథ్యంలో, అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా నిల్వ చేసిన ఈ ఇసుక కుప్పలను నియంత్రించేందు కు కట్టుదిట్టమైన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. సీజ్ చేసిన ఇసుక డంపులను తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టి జి ఎం డి సి ), అసిస్టెంట్ డైరెక్టర్ మైనింగ్ (ఏ డి మైనింగ్) అధికారులకు అప్పగించడం జరుగు తుందని తెలిపారు. అక్రమ ఇసుక రవాణా నిల్వలపై ఎలాంటి ఉపేక్ష ఉండదని, ఈ తరహా చర్యలు భవిష్యత్తులో మరింత కఠినంగా కొనసాగుతాయని తహశీల్దార్ స్పష్టం చేశారు.

# ఏసీబికి చిక్కిన ఎస్సై



**సిద్ధిపేట మార్చి 24 (సిరి న్యూస్ )** ఇసుక లారీని వదిలేందుకు రూ.20 వేలు డిమాండ్ చేసిన సిద్దిపేట 3టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు ఏసీబీకి చిక్కారు . సిద్దిపేట త్రీ టౌన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న పూర్లుగొండ వెంకటేశ్వర్లును ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు అవినీతి నిరోధక శాఖ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ పోలీసు స్టేషన్ లో పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న సమయంలో ఫిర్యాదు దారుడికి చెందిన ఇసుక లోడ్ లారీని విడిచి పెట్టేందుకు ఎస్ఐ వెంకటేశ్వర్లు లంచం డిమాండ్ చేశారు యూపీఐ పేమెంట్ ద్వారా రూ. 15 వేలు లంచం తీసుకున్నట్లు గుర్తించారు. ఈ మేరకు 2026 ఫిబ్రవరి 28 న నమోదు చేయబడిన కేసులో ప్రస్తుతం సిద్దిపేట త్రీ టౌన్ పోలీసు స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న వెంకటే శ్వర్లను ఏసీపీ అధికారులు అరెస్టు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1064 ను సంప్రదించాలని ఏసీబీ అధికారులు కోరారు. వాట్సఫ్ మెంబర్ 9440446106, ఫేస్ బుక్, ఎక్స్ లో కూడా సంప్ర దించవచ్చు అన్నారు. ఫిర్యాదు దారుడి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఏసీబీ అధికారులు వెల్లడించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

- నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యం
- లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలి
- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**పటాన్ చెరు, మార్చి 24, (సిరి న్యూస్)** పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరికి సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని లకడారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు ప్రోసిడింగ్ పత్రాలతో పాటు.. గృహ నిర్మాణ పనులకు మంగళ వారం సాయంత్రం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు సొంత స్థలం ఉంటే ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తూ సొంతింటిని నిర్మించడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా 3500 ఇల్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని గుర్తించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. పూర్తి పారదర్శకతతో రాజకీయాలకు అతీతంగా అర్హులకే వీటిని కేటాయించడం జరిగిందని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని దుర్వినియోగం చేయకుండా ఇళ్లను నిర్మించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇళ్ల కోసం దళారులను ఆశ్రయించి మోసపోవద్దని కోరారు. ఇళ్ల నిర్మాణ దశకు అనుగుణంగా నిధులు విడుదల అవుతాయని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఇల్లు లేని కుటుంబాలు వేల సంఖ్యలో ఉన్నాయని.. ఇందుకు అనుగుణంగా ఇళ్ల కేటాయింపును పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుమలత, మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్, స్థానిక కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై డిఈఓకు వినతిపత్రం



**జిన్నారం, మార్చి 24,(సిరి న్యూస్)** జిన్నారం మండలానికి చెందిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు మస్జిద్ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మస్జిద్ వ్యవహారాల్లో అక్రమంగా జోక్యం చేసుకుంటూ, గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు సృష్టిస్తున్నడని బాధితులు ఆయనపై సంగారెడ్డి జిల్లా (డి ఇ ఓ ) విద్యాధికారికి మంగళవారం చర్యలు తీసుకోవాలని బాధితులు వినతి పత్రంలో ఫిర్యాదు చేశారు. హత్నూర మండలం, దౌల్తాబాద్ గ్రామానికి చెందిన బాధితులు వినతి పత్రంలో తెలిపిన వివరాల ప్రకారం, జిన్నారం మండలం లోని చెట్ల పోతారం గ్రామంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రభుత్వ ఉపాధ్యాయుడైన మొహమ్మద్ షకీర్ హుస్సేన్ మస్జిద్ కమిటీ ప్రెసిడెంట్‌గా తాను ప్రకటించుకుంటూ, ఎలాంటి చట్టబద్ధ అనుమతి లేకుండా మస్జిద్ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నారని తెలిపారు. వక్ఫ్ ఇన్‌స్పెక్టర్-ఆడిటర్ నివేదిక ఉన్నప్పటికీ, ఆదేశాలను పట్టించుకోకుండా వ్యవహరిస్తూ, ఇటీవల మస్జిద్ వద్ద పెద్ద ఎత్తున గొడవలకు కారణమయ్యారని ఆరోపించారు. ఈ ఘటనలో రెండు వర్గాల మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొని, పోలీసులు జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక మరింత సంచలనంగా, మస్జిద్‌లో జరిగిన గొడవకు సంబంధించిన సి సి టి వి రికార్డింగ్‌ను గుర్తుతెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా డిలీట్ చేసి, అక్కడ ఉన్న టి వి పరికరాలను ధ్వంసం చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది సాక్ష్యాలను నాశనం చేయడానికి చేసిన కుట్రా అని బాధితులు పేర్కొన్నారు. ఈ ఘటనపై ఇప్పటికే హత్నూర పోలీస్ స్టేషన్‌లో 17-03-2026 మంగళవారం రోజున ఫిర్యాదు చేయగా ఇంకా ఎఫ్ ఐ ఆర్ నమోదు కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తు, బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోకపోతే పరిస్థితి అదుపు తప్పే ప్రమాదం ఉందని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారని, ఈ నేపథ్యంలో సంబంధిత ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై శాఖాపరమైన విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారికి వినతి పత్రంలో ఫిర్యాదు అందజేశారు.

# లింగంపల్లి గురుకుల పాఠశాలకు ఇద్దరు విద్యార్థుల ఎంపిక





**మునిపల్లి మార్చ్ 24 (సిరి న్యూస్)** మునిపల్లి మండలంలోని మగ్దుంపల్లి ప్రాథమిక పాఠశాల నుండి మండలంలోని ఓపెన్ జనరల్ సొసైటీ గురుకుల పాఠశాల అయిన లింగంపల్లికి ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. ఐదవ తరగతిలో ప్రవేశానికి నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో ప్రాథమిక పాఠశాలకు చెందిన బోయిన్ శశాంక్,గొల్ల సాకేత్‌లు ఎంపికైనట్టు ప్రధానోపాధ్యాయులు యాదయ్య ఉపాధ్యాయులు యాదగిరి పేర్కొన్నారు

# గ్రామాభివృద్ధి నా ధ్యేయం



**ఝరాసంఘం, మార్చ్ 24{ సిరిన్యూస్}** ఝరాసంఘం మండలంలో గల మాచ్నూర్ గ్రామంలో సి సి రోడ్డు నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ వేంకటేశం. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి గ్రామ అభివృద్ధికి ఎల్లవేళ్లల అందుబాటులో ఉంటూ పార్టీలకు అతీతంగా ప్రతిఒకరిని కలుపుకొని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దినాకర్, అశోక్ పటేల్, బస్వరాజ్ పటేల్, జగన్నాథ్ పటేల్, ఓంకార్ యాదవ్,దేవపుత్ర, అశోక్, శేఖర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు..

# జోగిపేటలో 'పెట్రోల్ నో స్టాక్' పుకార్లు



**అందోలు, మార్చి 24, (సిరి న్యూస్):** జోగిపేట పట్టణంలో పెట్రోల్ నోస్టాక్ అంటూ పుకార్లు రావడంతో వందల సంఖ్యలో వాహనాలు సాయంత్రం వేళలో పెట్రోల్ పంపుల ముందు బారులు తీరాయి. పట్టణంలో 4 పెట్రోల్ బంకులు ఉండగా మూడు పెట్రోల్ పంపులల్లో స్టాక్ తక్కువగా ఉన్నట్లు సమాచారం. మరొక పంపులో స్టాక్ బాగా ఉన్నదని సిబ్బంది చెప్పినా వాహన దారులు పట్టించుకోకుండా తమ వాహనాలలో ట్యాంక్ ఫుల్, మరికొందరు 5, 8 లీటర్లు పెట్రోల్ పోయించుకోవడం కనిపించింది. హైదరాబాద్ లో పెట్రోల్ బంకులు బంద్ ఉన్నట్లు పుకార్లు రావడంతోనే జోగిపేట లో వాహనదారులు పెట్రోల్ పంపుల దారి పట్టారు.






## జిల్లా సామాగ్రాభివృద్ధికి బడ్జెట్ లో

# నిధులు కేటాయింపు పెంచాలి

- భూ సమస్యలు, ఇండ్లు ఇండ్ల స్థలాల సమస్యలు, ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి
- సమస్యలు పరిష్కరించకపోతే పోరాటం తీవ్రతరం చేస్తాం
- సీపిఏం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.ఆడివయ్య
- మెదక్ కలెక్టరెట్ ఎదుట సిపిఎం ఆందోళన.. వినతి

**మెదక్ (ప్రతినిధి, మార్చి24:సిరి న్యూస్)** ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం..ఆడివయ్య పిలుపునిచ్చారు.సమస్యల పరిష్కారం కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం మెదక్ కలెక్టరెట్ ఎదుట ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా అడివయ్య మాట్లాడుతూ మెదక్ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో జిల్లా అధికార యంత్రాంగం అలసత్వం వహిస్తుందని విమర్శించారు.జిల్లా లో భూ సమస్యలు, అభివృద్ధి అనగా రోడ్ల మరమ్మతులు, నూతన రోడ్ల నిర్మాణం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు , ఉపాధి హామీ సమస్యలు సంవత్సరం క్రితం జిల్లా అధికారులకు వినతిపత్రం సమర్పించగా ఎలాంటి నిర్దిష్ట చర్యలు తీసుకోలేదని విమర్శించారు.పేరుకు జిల్లా కేంద్రం ఏర్పడినా మెదక్ ఎలాంటి ప్రగతికి నోచుకోలేదన్నారు.వెల్దుర్తి, టేక్మల్,రేగోడ్, నిజంపేట, రామాయంపేట, శివంపేట, చిలప్చేడ్ మండలాల్లో రోడ్లు అన్నిపూర్తి అధ్వాన్నంగా ఉన్నాయని అన్నారు.ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం చేసిన చట్ట సవరణ వల్ల పేదలు కూలి పనికి దూరం అవుతున్నారని అన్నారు.రెండు పూటల ఫోటో పద్ధతి ద్వారా అటవీ ప్రాంతాల్లో సిగ్నల్స్ లేక చేసిన పని ఆన్ లోకి రాకపోవడం ద్వారా కూలీలు పనికి రావడం మానేస్తున్నారని అన్నారు.చేసిన పనికి సైతం వేతనం సకలం లో చెల్లించడం లేదనివిమర్శించారు.మార్కెట్లో నిత్యావసర సరుకులు జెట్ స్పీడ్ లో పెరిగితే ఉపాధి హామీ రోజు వారి కూలీ పెంచడం లేదని విమర్శించారు.ఇప్పటి జిల్లా లో సగం గ్రామాల్లో కూడా పనులు ప్రారంభించలేదని విమర్శించారు. ఇప్పటికైనా ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలో అంగ ఏం. ఎన్.ఆర్. ఇ.జి.ఎస్ గా కొన సాగించాలని, రోజు కూలీ రూపాయలు 800 కు పెంచుతూ, సంవత్సరంలో 200 రోజుల కూలీ పనులు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆడివయ్య డిమాండ్ చేసారు.జిల్లాలో భూ సమస్యలు పరిష్కారం కాక ప్రజలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ విసిగి పోతున్నారన్నారు.ఘనపురం ఆనకట్ట ఎత్తు పెంపు పేరుతో పాపన్నపేట మండల పరిధిలోని నాగ్సానిపల్లి శివారు లోని రైతుల భూమి బ్లాక్ లిస్టులో పెట్టారని విమర్శించారు. చేగుంట మండలం చిట్టోజిపల్లి గ్రామ శివారు లోని సర్వే నంబర్ 266/1 లో 755 ఎకరాల భూమి 1954,, 55 ఖస్ర పహానీలో ప్రభుత్వ భూమి గా ఉండగా రికార్డు తారుమారు చేసి కొంత భూదాన్ భూమి గా మరికొంత సీలింగ్ భూమి గా మార్చి పేదకు పట్టా సర్ఫికెట్లు ఇచ్చారన్నారు.అట్టి భూమి ప్రైవేట్ వ్యక్తులది గా చెపుతూ రైతులను బలవంతంగా భూమి నుండి దూరం చేస్తున్నారని విమర్శించారు.హవేలీ ఘనపురం మండలం షామ్నాపూర్ గ్రామంలో గొర్రెల కాపరులు పాకలు నిర్మించుకోగా ఫారెస్ట్ అధికారులు కూల్చివేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.జిల్లాలో కొంగోడు , చిట్టిజి పల్లి, షామ్నాపూర్ ,లో కాస్తులో ఉన్న రైతులకు పట్టా సర్టిఫికెట్స్ ఇవ్వాలని సి.పి.ఏం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.చేగుంట మండల కేంద్రం లో, శివంపేట మండలం దొంతిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసం ఉంటున్న వారికి పొసిషన్ సర్టిఫికెట్స్ ఇవ్వాలని, నర్సాపూర్ నిర్మాణం పూర్తి అయిన డబుల్ బెడ్ రూమ్స్, మెదక్ రామాయంపేటలలో మిగిలిన ఇండ్లు పేదలకు కేటాయించాలని ధర్నా సందర్భంగా డిమాండ్ చేస్తున్నామన్నారు.ఇప్పటికే కేటాయించిన డబుల్. బెడ్ రూం ఇండ్లలో సౌకర్యాలు మెరుగు పరచాలని డిమాండ్ చేసారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం చేయూత పింఛను 4000 చెల్లిస్తామని ఇచిన హామీ ప్రకారం తక్షణమే విడుదల చేయాలని, కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి చేయూత పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేసారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో, ఉన్న డాక్టర్, ఇతర సిబ్బంది ఖాళీలు భర్తీ చేయాలని, ప్రభుత్వ శాఖల్లో అన్ని రకాల ఉద్యోగ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ధర్నా అనంతరం కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి యూనుస్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సి.పి. ఎం పార్టీ జిల్లా కార్యదర్శి కే. నరసమ్మ,వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. పద్మ,సి.పి.ఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏ.మల్లేశం, కే.మల్లేశం,జిల్లా కమిటీ సభ్యులు కే.నాగ రాజు,గౌరయ్య, సంతోష్,అజయ్,నరేందర్, దేవయ్య , శౌకత్, వెంకట్, వసంత, తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలను నిర్మూలిద్దాం

- బాలల బంగారు భవిష్యత్తును కాపాడుదాం
- జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు శ్రీమతి సాయిని విజయభారతి

**సిద్దిపేట మార్చి 24 (సిరి న్యూస్ )** బాల్యవివాహలను నిర్మూలిద్దాం- బాలల బంగారు భవిష్యత్తును కాపాడుదాం అని జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు శ్రీమతి సాయిని విజయభారతి పిలుపునిచ్చారు. బాల్య వివాహాలకు సంబంధించిన పోస్టర్ సిద్దిపేట పట్టణంలో విడుదల చేశారు వారు మాట్లాడుతూ బాల్యవివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను అందరికీ అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేసి బాల్య వివాహాలు నిర్మూలించాలని మన దేశానికి స్వాతంత్రం వచ్చి 78ఏళ్లు పూర్తయినప్పటికీ ఇంకా బాల్యవివాహాలు జరగడం చాలా బాధాకరమని బాల్యవివాహాల వల్ల అమ్మాయి, అబ్బాయి జీవితాలు నాశనం అవుతున్నాయని, సంబంధిత అధికారులు బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి తల్లిదండ్రులకు పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు అబ్బాయిలకి వివాహం చేస్తే పెళ్లి కుమారునికి వారి తల్లిదండ్రులకు పెళ్లిలో పాల్గొన్న వారిపై చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేసింది. మైనర్ బాలికను వివాహం చేసుకుంటే చట్టంరీత్యా పది సంవత్సరాలు జైలు శిక్ష పడే అవకాశం ఉంటుందని చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుకునే వయసులోనే వివాహం చేసి చిన్నారుల జీవితాలతో ఆడుకుంటున్నారన్నారని ప్రభుత్వాలు బాల్యవివాహాలను అడ్డుకట్ట వేసేందుకు అనేక కార్యక్రమాలను చేపడుతుందని ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు ఎవరి దృష్టికి వచ్చిన హెల్ప్ లైన్ నెంబర్ ల ద్వారా వెంటనే సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాలని తెలిపారు. బాల్య వివాహం నేరం చట్టం ప్రకారం శిక్షార్హులు, బాల్య వివాహం చేసిన.. చేసుకున్న.. ప్రోత్సహించిన రెండేళ్ల జైలు లక్ష రూపాయల జరిమానా అనే నినాదాలతో తల్లిదండ్రుల్లో విద్యార్థుల్లో అవగాహన కల్పించాలని బాల్యవివాహాలు చట్టవిరుదమని పిలునిచ్చారు. కార్యక్రమ అనంతరం బాల్యవివాహాలు నివారిద్దాం అని తెలియజేయు వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ శాఖ బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ అధికారి బాయిడి లక్ష్మణ్,ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సునీత,ఝాన్సీ,శశికర్ విజయ్,ఆదిత్య పాల్గొన్నారు.



## విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం




**వెల్దుర్తి, మార్చ్ 24, (సిరి న్యూస్):** వెల్దుర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆర్థిక అవగాహన కల్పించే ఉద్దేశంతో మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. నేషనల్ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ లిటరసీ కౌన్సిలర్లు వడ్ల నాగేందర్, జి. శ్రీనివాస్ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత ప్రాధాన్యతను వివరించడంతో పాటు, బ్యాంకు ఖాతాల వివిధ రకాలు, కేవైసీ విధానం, నామినీ నమోదు అవసరం, డిజిటల్ చెల్లింపుల వినియోగంపై సమగ్రంగా అవగాహన కల్పించారు.అలాగే ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ మోసాల గురించి వివరించి, ఆన్‌లైన్‌లో జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత సమాచారం, OTPలు ఇతరులకు వెల్లడించరాదని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్యతో పాటు ఉపాధ్యాయులు నర్సింహారెడ్డి, వెంకటస్వామి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొని విద్యార్థులను చైతన్యపరిచారు.

# నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం



- తెలంగాణ సాహిత్యానికి దక్కిన గౌరవం
- నందినికి మరసం అభినందన

**సిద్దిపేట, మార్చి, 24 (సిరి న్యూస్)** ప్రఖ్యాత కవి, రచయిత, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు డాక్టర్ నందిని సిధారెడ్డి కి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించడం అంటే తెలంగాణ సాహిత్యానికి దక్కిన గౌరవం అని మంజీరా రచయితల సంఘం ప్రతినిధులు అభిప్రాయ పడ్డారు.. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించిన తరువాత మొట్టమొదటి సారిగా తన పురిటి గడ్డ అయిన సిద్దిపేట కు నందిని సిధారెడ్డి మంగళవారం వచ్చారు. ఈసందర్భంగా సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో మంజీరా రచయితల సంఘం అధ్యక్షులు కె. రంగాచారి, ప్రధాన కార్యదర్శి సిద్దెంకి యాదగిరి, మరసం ప్రతినిధులు కె. అంజయ్య, పప్పుల రాజి రెడ్డి తోట అశోక్, నందిని భగవాన్ రెడ్డి, అలాజ్ పూర్ శ్రీనివాస్, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు పొన్నాల బాలయ్య, ప్రధాన కార్యదర్శి గంభీర్రావుపేట యాదగిరి, ఎడ్ల వెంకట్రాంరెడ్డి, మద్దుల బుచ్చి రాజం రెడ్డి, భిక్షపతి, యాదగిరి సార్..వనం సుధాకర్, బెజగాం శివయ్య తదితరులు సిద్దారెడ్డిని ఆత్మీయంగా కలిసి సత్కరించారు..సిద్దిపేట జిల్లా బందారం గ్రామానికి చెందిన నందిని సిధారెడ్డి కి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు దక్కడం సిద్దిపేట జిల్లా కవులకు, ఉమ్మడి మెదక్ జిల్లా కవులకు, మంజీరా రచయితల సంఘానికి గర్వకారణం అని అన్నారు.. గత 50 ఏళ్లుగా సాహిత్య సృజన చేస్తున్న నందిని సిద్దారెడ్డి తన రచనల ద్వారా సమాజం పై ప్రజల పై గొప్ప ప్రభావాన్ని చూపారని అన్నారు. తెలంగాణ భాషను, యాసను తన రచనల్లో ఎత్తిపట్టి భాషకు సాహిత్య సొబగులు అద్దాడని అన్నారు. మంజీరా రచయితల సంఘం స్థాపన ద్వారా ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఎంతో మంది కొత్త రచయితలకు ప్రేరణ ఇచ్చి సాహిత్య రంగంలోకి తీసుకు వచ్చారని అన్నారు.. 1996 నుండే తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి మంజీరా రచయితల సంఘం పక్షాన మద్దతు ప్రకటించి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం లో సిధారెడ్డి కీలక పాత్ర నిర్వహించారని తెలిపారు.."నాగేటి సాల్లల్ల నా తెలంగాణ.. నా తెలంగాణ " అనే గొప్ప పాటను, మరికొన్ని పాటలను ఉద్యమానికి అందించిన ఘనత సిధారెడ్డిది అని మరసం ప్రతినిధులు అన్నారు.. కరోనా ఉపద్రవ కాలం లో మానవ సంబంధాలు. మనిషి జీవితం చిన్నాభిన్నం అయిన సందర్భంలో నందిని సిధారెడ్డి "అనిమేష అనే దీర్ఘ కవితా సంపుటిని వెలువరించారని ఆ కవిత్వానికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించించడం గొప్ప విషయం అన్నారు.. ఈ సందర్భంగా నందిని సిధారెడ్డి ని మరసం ప్రతినిధులు ఆత్మీయంగా సత్కరించారు..

# అక్రమ ఇసుక వేలం



**వెల్దుర్తి,మార్చి 24, (సిరి న్యూస్):** వెల్దుర్తి మండలం ఉప్పు లింగాపూర్ గ్రామంలో గత పది రోజుల క్రితం అక్రమంగా నిల్వ చేసినటువంటి ఇసుకను తాహసిల్దార్ శ్రీనివాస్ సీజ్ చేయగా మంగళవారం నాడు అట్టి ఇసుకను గ్రామస్తుల సమక్షంలో వేలం వేయడం జరిగినది.. ఈ వేలంలో 16 మంది పాల్గొనగా , అందులో నుండి ఒకరు అత్యధికంగా 52వేలకు అట్టి ఇసుకను స్వాధీనం చేసుకున్నారు. ఈ వేలంలో వచ్చిన డబ్బును జిల్లా కలెక్టర్,మెదక్ పేర డిడి రూపంలో వసూలు చేయడమైనది. ఇకనుండి ఎవరైనా మండలం లోని వివిధ గ్రామాలలో ఇసుకను అక్రమంగా తరలించినట్లయితే వారి పట్ల కూడా కఠిన మైన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ హెచ్చరించారు.

### మండలంలో ప్రారంభమైన

# దీన్ దయాల్ ప్రశిక్షణ కార్యక్రమం



**వెల్దుర్తి మార్చి 24, (సిరి న్యూస్):** మంగళవారం మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని బాలాజీ మినీ ఫంక్షన్ హాల్ లో వెల్దుర్తి మాసాయిపేట్ రెండు మండలాల దీన్ దయాల్ ప్రశిక్షణ కార్యక్రమం పడిగే. దాసు నాగేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ఇంచార్జ్ పెద్ద రమేష్ గౌడ్ బాధ్యత వహించారు ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘసాని సురేష్ బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బుచ్చేష్ యాదవ్ యాదవ్ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉప అధ్యక్షులు చిన్న రమేష్ గౌడ్ రామ్ రెడ్డి సీనియర్ నాయకులు ఏ శ్రీనివాస్ గౌడ్ మాజీ మండలాధ్యక్షుడు చెంది నర్సింలు శేఖర్ గౌడ్ సర్పంచ్ ఆదర్శ్ వార్డు సభ్యులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇమ్మడి గోపి హత్య అమానుషం



**పెద్దశంకరంపేట, మార్చి 24, (సిరి న్యూస్):** పెద్ద శంకరంపేట మండల ముదిరాజ్ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లాని ఇందల్ వాయి మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు ఇమ్మడి గోపి హత్య అమానుష చర్యని పెద్ద శంకరం పేట మండలం ముదిరాజ్ మహాసభ సమన్వయ కమిటీ ఖండించింది. ఈ మేరకు కమిటి మంగళవారం నాడు సంతాప సభ నిర్వహించారు. జిల్లాలో అంచలంచలు గా రాజకీయంగా ఎదుగుతున్న గోపి నీ ప్రత్యర్థులు ఓర్వ లేక ఈ దారుణ హత్యకు పాల్పడ్డారన్నారు. ఓర్వలేక దారుణంగా దారి కాచి, కత్తులతో వేట కొడవళ్ల తో ప్రత్యర్థి రాజకీయ నాయకులు డబ్బు మదంతో గోపిని అంతం మొందించారన్నారు. ఇటువంటి పిరికి పంద చర్యలకు పాల్పడిన దుండగులు ఎప్పటికీ కూడా రాజకీయాలలో ముందుకు రారన్నారు. వారు ప్రజల విశ్వాసం పోగొట్టుకున్న వారవుతారన్నారు. నేరం చేసిన పాపం వారిని వెంటాడుతూనే ఉంటుందన్నారు. ఇటువంటి పిరికి పందలు సమాజానికి పనికి రారన్నారు. నేరస్తులను కఠినంగా శిక్షించాలని ముదిరాజ్ మహాసభ పెద్ద శంకరంపేట డిమాండ్ చేశారు. అలాగే గోపన్న ఆత్మకు శాంతి కలగాలని కుటుంబానికి ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద శంకరంపేట మండలం ముదిరాజ్ సమన్వయ కమిటీ సభ్యులు టెంకటి మహారాజు కొత్త సాయిలు ముదిరాజ్, మండల అధ్యక్షులు పల్లె బోయిన పున్నయ్య ముదిరాజ్, పట్టణ అధ్యక్షులు జోడు రవి ముదిరాజ్, మార్కెట్ పల్లి మాజీ సర్పంచ్ పుట్టి అశోక్ ముదిరాజ్, మండల ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి ధార బోయిన శంకర్ ముదిరాజ్, మండల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నిజున రమేష్ ముదిరాజ్. భుజరాన్పల్లి గోపాల్ ముదిరాజ్, నిమ్మల గారి సాయిలు ముదిరాజ్, శివాయిపల్లి మల్లేశం ముదిరాజ్, రామోజీ పల్లి, ఉప సర్పంచ్ డి సంగమేశ్వర్ ముదిరాజ్, భుజిరాన్పల్లి లక్ష్మణ్ ముదిరాజ్, జోడు సత్యం, ముదిరాజ్, పుట్టి నాగరాజు ముదిరాజ్, దళిత నాయకులు క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సహకార ఆంజనేయ స్వామి హుండీ ఆదాయం 7,66,770

**శివంపేట మార్చ్ 24 (సిరి న్యూస్ )** శివంపేట మండలం చిన్న గొట్టిముక్కల గ్రామ పరిధిలోని శ్రీ సహకార ఆంజనేయ స్వామి వారి దేవస్థానములో 6నెలల14రోజుల హుండీ లెక్కింపు చేయగా రూ. 7,66,770/-లు వచ్చినది. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు , సదరు దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ , ఈఓ శ్రీనివాస్ చిన్నగొట్టిముక్ల సర్పంచ్ నారాయణ రావు, ఉపసర్పంచ్ పాపయ్య చారి గ్రామస్థులువ నర్సింగరావు, రామచంద్రయ్య రావు, నరహరి మరియు భక్తులు, శ్రీ లలిత సేవ సమితి గ్రూప్ వారి ఆధ్వర్యంలో హుండి లెక్కింపు జరిగినది*



# ఆర్డీఓకు బైపాస్ రోడ్డు బాధిత



**రామాయంపేట, మార్చి 24 (సిరి న్యూస్ )** మెదక్ ఎల్కతుర్తి జాతీయ రహదారి బైపాస్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని మంగళవారం రామాయంపేట భూనిర్వాసితులు ఆర్డీవో కు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం అందించిన నోటీసుల ప్రకారం తమకు సరైన నష్టపరిహారం చెల్లించడం లేదని, ప్రభుత్వం నిబంధనల ప్రకారం 2022 సంవత్సరంలో రిజిస్ట్రేషన్ వెలివేషన్ ప్రకారం మూడంతలుగా నష్టపరిహారం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. మెదక్ రహదారిలో 7000 రూపాయల రిజిస్ట్రేషన్ వెలివేషన్ ఉందని, హైదరాబాద్ రహదారిలో 5000 రూపాయల రిజిస్ట్రేషన్ వెలివేషన్ ఉన్నందున దానికి మూడంతలుగా నష్టపరిహారం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. సరైన నష్టపరిహారం చెల్లించకుంటే బైపాస్ రోడ్డు నిర్మాణానికి భూములు ఇవ్వమని చెప్పారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేదల జీవితాల్లో చిరునవ్వు



కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు

## నిరుపేదల కుటుంబాల పాలిట వరం

- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

**పాపన్నపేట మార్చి 24(సిరి న్యూస్):** మండలంలోని పొడిచన్ పల్లి గ్రామంలో 48 లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పత్రాల మంజూరి కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం మంజీరా గార్డెన్ లో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ.. గ్రామాల్లో పూరి గుడిసెలు ఉండకుండా చూడడమే లక్ష్యమన్నారు. పేదలకు, అర్హులందరికీ గౌరవప్రదంగా బ్రతకడానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలతో పేదల జీవితాల్లో చిరునవ్వులు చూడాలన్నారు. విడుదలవారీగా ఎన్ని ఇండ్లు మంజూరు చేయడానికి అయినా సిద్ధమన్నారు. బిల్లులు సకాలంలో అందుతున్నాయి అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు ఒక 118 కోట్లు లబ్ధిదారుల ఖాతాలో జమ చేశామన్నారు. ఏప్రిల్ మాసంలో మరిన్ని ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు చేస్తామని తెలిపారు. కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు నిరుపేదల పాలిట వరమని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా ఆర్థిక స్తోమత లేకుండా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేద కుటుంబాల ఆడపిల్లలకు పెండ్లి సహాయ నిమిత్తం ఎంతో మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం, హౌసింగ్ అధికారులు, స్థానిక సర్పంచ్, లబ్ధిదారులు ప్రజలు పాల్గొన్నారు, మెదక్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పుల్లన్న గారి ప్రశాంత్ రెడ్డి, పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవింద నాయక్, పాపన్నపేట సర్పంచ్ పావని నరేందర్ గౌడ్,ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్,మెదక్ జిల్లా అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్ మైనార్టీ సీనియర్ నాయకులు ఎండి కలిమియా,కుర్తివాడ సర్పంచ్ చెట్టు కింద శ్రీధర్, పాపన్నపేట మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ.గౌస్ పాషా, పాపన్నపేట మాజీ ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముశెట్టి కిస్తయ్య, రాములుపాల్గొన్నారు.

## అనుమతులు లేకుండానే 33 కేవి విద్యుత్ వైర్లు తొలగింపు

- కాంట్రాక్టర్ అత్యుత్సాహంతో అధికారులకు ఇబ్బంది
- చిలిపిచెడ్ తమ పరిధిలోకి రాదు
- ఏడి రమణ రెడ్డి



**చిలిపిచెడ్ మార్చి 24 ( సిరి న్యూస్)** విద్యుత్ కలెక్షన్ ఇవ్వడానికి స్తంభం తీయడానికి లేక వేయడానికి విద్యుత్ అధికారులు అనుమతి లేనిది పని కాదు కానీ చిలిపిచెడ్ మండలం చండూరు గ్రామంలో ఒక రైతు పొలం నుండి 33 కెవి విద్యుత్ లైన్ ను తొలగించుటకు విద్యుత్ అధికారులు అనుమతి లేకుండానే స్తంభాలు వేయడం జరిగింది ఒక రైతు తన పొలములో ఫంక్షన్ హాల్ వేయుటకు పొలంలో ఉన్న 33 కే వి విద్యుత్ వైర్లను తొలగించుటకు విద్యుత్ అధికారులతో ఒప్పందం కుదుర్చుకొన్నారని కొంత మంది విద్యుత్ అధికారులకు మామూలు తీసుకొని అనుమతి లేకుండా విద్యుత్ వైర్లను తొలగిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి సదురు కాంట్రాక్టర్ మొదటగా స్తంభాలను తీసి మెదక్-నర్సాపూర్ రోడ్డుకు సమీపంలో పెట్టడం జరిగిందని భవిష్యత్తు కాలంలో రోడ్డు విస్తరణ జరిగితే స్తంభాలను తొలగించుటకు అధిక వ్యయం అవుతుందని ప్రయాణికులకు ఇబ్బందిగా ఉంటుందని ఇవన్నీ కూడా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమే అని ,ఒక రైతుకు విద్యుత్ కలెక్షన్ ఇవ్వాలంటే ఎన్నో షరతులు అధికారులు పెడతారు కానీ కమర్షియల్ కోసం ఆ భూమిని వాడుకోవడానికి చేస్తున్న ప్రయత్నంలో ఈ 33 కెవి విద్యుత్ తొలగించుటకు అధికారులు చురుకుగా పాల్గొంటున్నారు అని మరొక రైతు పొలంలో నుండి విద్యుత్ వైర్లు వేయడం రోడ్డు పక్కన ఉంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు ఈ విషయంపై నర్సాపూర్ ఎడి రమణారెడ్డి కి వివరణ అడగగా చిలిపిచెడ్ మండలం తమ పరిధిలోకి రాదని సమాధానం చెప్పారు అనుమతులు లేకుండానే పనులు చేస్తున్న కాంట్రాక్టర్ లపై చర్య తీసుకు పోవాలని స్థానికులు కోరుచున్నాను



## యువకుడు అనుమాన స్పందస్తితిలో మృతి





**హత్నూర, మార్చి 24,(సిరి న్యూస్)** స్నేహితులతో కలిసి మద్యం సేవించి అనుమాన స్పందన స్థితిలో యువకుడు మృతి చెందాడు. వివరాలకు వెళితే సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం నాయకోటి ప్రభుకిరణ్ తండ్రి నాయకోటి ఏసు 20 , గ్రామం లింగాపూర్ (23 మార్చి2026) రాత్రి 9 గంటలకు స్పృహ తప్పి పడిపోయి ఉండగా స్నేహితులు పబ్బతి శివశంకర్ గౌడ్, తండ్రి మహేష్ గౌడ్, డప్పు శివయ్య తండ్రి వీరయ్య ఇద్దరూ కలిసి ఆసుపత్రికి తరలించగా మద్య మార్గంలోనే మృతి చెందాడు . వెంటనే కుటుంబీకులు సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చూడగా ప్రభుకిరణ్ మృతిచెంది ఉన్నాడు.అతని స్నేహితులను అడుగగా సోమవారం సాయంత్రం సుమారు 4 గంటలకు గోవిందరాజుపల్లిలో మద్యం తీసుకొని లింగాపూర్ చెరువు వద్ద మద్యం సేవించాం అని నాయికోటి శేఖర్ ఇంట్లో పడుకోబెట్టామని తెలుపగా తర్వాత లేపితే లేవకపోవడంతో ముందుగా దౌల్తాబాద్ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ వైద్యం అందక మెరుగైన వైద్య చికిత్స కోసం ఎం ఎన్ ఆర్ , సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరిస్తున్న మధ్య మార్గంలోనే ప్రభుకిరణ్ అప్పడికే మృతి చెందాడని అన్నారు . స్నేహితులు మద్యం తాగించి చంపవచ్చునని , కావున నా కొడుకు మరణానికి కారణమైన స్నేహితులపై తగు విచారణ జరిపి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని తండ్రి నాయికోటి ఏసు హత్నూర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్ ఐ శ్రీధర్ రెడ్డి తెలిపారు.

## సీతారాముల కళ్యాణానికి హాజరుకండి

- ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు



**పటాన్ చెరు, మార్చి 24, (సిరి న్యూస్):** శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని పటాన్ చెరు డివిజన్ పరిధిలోని శ్రీ కోదండ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఈ నెల 25 నుండి 29 వరకు నిర్వహించనున్న శ్రీ రామనవమి బ్రహ్మోత్సవాలలో పాల్గొనాలని కోరుతూ మంగళవారం సాయంత్రం ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కలిసి, ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా గణపతి పూజ, కళ్యాణం, అన్నప్రసాద వితరణ, స్వామి వార్ల ఊరేగింపు కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఉత్సవ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ప్రధాన అర్చకులు నరసింహచార్యులు, పూజారులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే లు పద్మా దేవేందర్ రెడ్డికి, మైనంపల్లి హనుమంతరావు లకు ఆహ్వాన పత్రిక అందజేత



**రామాయంపేట, మార్చి 24 (సిరి న్యూస్)** రామాయంపేట పట్టణంలోనీ పాండ చెరువు కట్టపై ఉన్న శ్రీ కళ్యాణ రామచంద్ర స్వామి ఆలయ 22 వ వార్షికోత్సవంతో పాటు శ్రీరామ నవమి సందర్భంగా పలువురు ప్రముఖులను దేవాలయ నిర్వాహకులు ఆహ్వానించారు. మల్కాజ్గిరి మాజీ శాసన సభ్యులు మైనంపల్లి హన్మంతరావును, అలాగే మాజీ శాసన సభ డిప్యూటీ స్పీకర్, మాజీ ఎమ్మెల్యే శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి లకు ఉత్సవాలకు రావలసిందిగా ఆహ్వాన పత్రికను అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గౌరవ అధ్యక్షులు నక్క సిద్దరాములు ,ప్రధాన కార్యదర్శి మధునాల స్వామి గౌడ్, ఉపాధ్యక్షులు నవాత్ మహేష్, సభ్యులు సాంగని సుధాకర్, కటికె రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ లో విద్యుత్ బస్సుల కొనుగోలు ఆర్టీసీ ద్వారానే చేయాలి



- కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
- సిఐటియూ జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం
- మెదక్ డిపో ముందు సిఐటియూ ధర్నా

**మెదక్ ప్రతినిధి, మార్చి24:సిరి న్యూస్** ఆర్టీసీ సంస్థ విద్యుత్ బస్సుల కొనుగోలు ఆర్టిసి సంస్థ ద్వారానే చేయాలని, ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలు ప్రైవేట్ వ్యక్తులకు కాకుండా ఆర్టిసి కే ఇవ్వాలనీ, కార్మికుల అన్ని రకాల సమస్యలను పరిష్కరించాలని సిఐటియూ జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం డిమాండ్ చేశారు.సిఐటియూ రాష్ట్ర వ్యాపిత పిలుపులో భాగంగా మంగళవారం మెదక్ డిపో ముందు ధర్నా నిర్వహించారు. ధర్నా ను ఉద్దేశించి ఏ.మల్లేశం మాట్లాడుతూ 2019 లో కేంద్ర ప్రభుత్వం ఎం.వి యాక్ట్ సవరణ ద్వారా దేశంలోని అన్ని ఆర్.టి.సి ల్లో విద్యుత్ బస్ ల కొనుగోలు విధానం తెచ్చింది న్నారు.ఈ విధానం ద్వారా విద్యుత్ బస్ ల పథకాల్ని గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్ పద్ధతిలో ఉంటాయన్నారు.ఈ విధానం ద్వారా బస్సుల కొనుగోలు, నిర్వహణ, ఆపరేషన్ నాని ప్రైవేట్ సంస్థ లే చూ.బస్ స్టాండ్, రోడ్లు నిర్వహణ ఆర్.టి.సి ది కాగా లాభాలు నాని ప్రైవేట్ కంపెనీలకు వెళ్తాయని విమర్శిం చారు.రాజకీయ అవసరాల్లో నిత్యం కేంద్రాన్ని విమర్శించే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పై మాత్రం కేంద్రాన్ని విమర్శించడం లేదన్నారు.ప్రజా ధనాన్ని లూటీ చేసి కార్పోరేట్ శక్తులకు అప్పగించే విషయంలో కేంద్రం రాష్ట్రనీది ఒకే దారి అని స్పష్టంగ్ అర్థం అవుతుందని అన్నారు.కార్పోరేట్ కంపెనీల లాభాలు పెంచే విద్యుత్ బస్సుల విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తామని, హైదరాబాద్ సిటీ లోని డీజిల్ బస్సులు అన్ని జిల్లాలకు తరలించి సిటీ లో సంపూర్ణంగా విద్యుత్ బస్సులు ప్రవేశ పెడతామని ముఖ్యంత్రి స్వయంగా ప్రకటించడం చూస్తే రాష్ట్రంలో ఆర్టిసి లో ప్రైవేటీకరణ విధానాలు వేగవంతం చేశారని అర్థం అవుతుందన్నారు ఆర్టిసి ప్రభుత్వ రంగంలో ఉండడం వల్ల విద్యార్థులు, దివ్యాంగులు, మహిళలు ఇలా అనేక తరగతుల ప్రజలకు రాయితీలు వస్తు న్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే బిఎస్ఎన్ఎల్, సింగరేణి, ఎల్ఐసి లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసినట్లు ఆర్టిసిని కూడా ప్రైవేట్ పరం చేయాలని కుట్రలు చేస్తుందన్నారు. ఆర్.టి.సిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజల పై కూడా ఉందన్నారు.ఈ ఉద్యమంలో ప్రజలు కలసి రావాలని అయన ప్రజలను కోరారు..ఇప్పటికే ఆర్.టి.సి లో కార్మికుల వేతన సవరణలు జరగక, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సకాలంలో రాక. గుండె పోటు మరణాలు, ఆత్మ హత్యలు జరుగుతాయి అని అన్నారు.కార్మికులకు 2021,2025 పే స్కేల్ ఇవ్వలేదు, 2017 వేతన సవరణ ఏరియర్స్ చెల్లించకపోవడం వల్ల కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నాయని విమర్శిం చారు.ధర్నా అనంతరం మెదక్ డిపో మేనేజర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా కోశాధికారి కే.నరసమ్మ, సహాయ కార్యదర్శి జె.సంతోష్, కార్యకర్తలు శౌకత్, లచాగౌడ్ పాల్గొన్నారు.

# చాపకింద నీరులా వ్యాపిస్తున్న క్షయవ్యాధి



**గుమ్మడిదల, మార్చి 24 (సిరి న్యూస్):** ప్రపంచ క్షయవ్యాధి నిర్మూలన కార్యక్ర మంలో భాగంగా గుమ్మడిదల మండలం మరియు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో క్షయవ్యాధిపై విస్తృత అవగాహన కార్యక్రమాలు మంగళవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ మధుకర్ మాట్లాడుతూ క్షయవ్యాధి తీవ్రమై నదని సరైన సమయంలో గుర్తించి చికిత్స పొందితే పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. అయితే నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకు ముప్పుగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రస్తుతం ఈ వ్యాధి సమాజంలో చాపకింది నీరులా వ్యాప్తి చెందు తున్నందున దానిని నిర్మూలించడానికి ప్రతి పౌరుడు బాధ్యతగా ముందుకు రావాల్సి న అవసరం ఉందన్నారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరంతో బాధపడుతున్న వారు తప్పనిసరిగా వైద్యులను సంప్రదించాలని సూచించారు. దీర్ఘకాలిక మధుమే హం (షుగర్) వ్యాధితో బాధపడేవారిలో అలాగే ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవా రిలో క్షయవ్యాధి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. గ్రామాల వారీగా ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓ శ్రీనివాస్, ఎంఎల్ హెచ్పీలు కళ్యాణి, భాగ్యలక్ష్మి, సభ, రేవంత్, ఏఎన్ఎంలు స్వరూప, శశికళ, మణెమ్మ, వసంత, వసుంధర, శాంతన, ఎస్తేర్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల భద్రతకు చట్టపరమైన రక్షణ



**అందోలు, మార్చి 24, (సిరి న్యూస్)** తెలంగాణ అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లు ద్వారా న్యాయవాదుల భద్రతకు చట్టపరమైన రక్షణ కల్పించబడుతుందని జోగిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రారెడ్డి అన్నారు. క్యాబినెట్ బిల్లు ఆమోదం తెలపడం పట్ల మంగళవారం జోగిపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జోగిపేటలోని హన్మాన్ చౌరస్తాలో బాణాసంచాలు కాల్చి, స్వీట్లు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. . ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రా రెడ్డి మాట్లాడుతూ ఈ బిల్ ద్వారా న్యాయవాదుల భద్రతకు చట్టపరమైన రక్షణ కల్పించ బడుతుందని అన్నారు.కోర్టు పరిధిలో విధులు నిర్వహించే సమయంలో ఎదురయ్యే ఇబ్బందులు, దాడుల నుంచి రక్షణ కల్పించడంలో ఈ చట్టం కీలక పాత్ర పోషిస్తుం దని అన్నారు. ప్రభుత్వం ఈ బిల్ను ఆమోదించడం న్యాయవాదుల పట్ల చూపిన గౌరవానికి నిదర్శనమన్నారు. త్వరలోనే ఈ బిల్ చట్టరూపం దాల్చి అమల్లోకి రావా లని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి, క్యాబినెట్ మంత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సీనియర్ నాయకులు ఎస్. నారాయణరెడ్డి, ఎస్.కృష్ణారెడ్డి, జహంగీర్ రెడ్డి, ఎం. జగన్ మోహన్ రెడ్డి, అల్లే శ్రీకాంత్, వెంకట్రాంరెడ్డి, లింగమయ్య, వెంకట కృష్ణారెడ్డి, ప్రభులు, కరీం, నర్సింలు, కార్యదర్శి సార వెంకటేశం, మల్లేశం, వెంకట కృష్ణ, నవీన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





**మెదక్ ప్రతినిధి, మార్చి24:సిరి న్యూస్** వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని తాగునీటి ఎద్దడి నివారణకు మెదక్ జిల్లాలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు కలెక్టరేట్ కార్యాలయంలో వీడియో సమావేశ హాల్లో మిషన్ భగీరథ, ఇంట్రా గ్రిడ్, గ్రిడ్ ,ఇరిగేషన్, ఫారెస్ట్, ఆర్డబ్ల్యూఎస్ గ్రామపంచాయతీ, గ్రౌండ్ వాటర్, మున్సిపల్ కమిషనర్స్, వివిధ శాఖల అధికా రులతో వేసవికాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు పై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా జిల్లాలో గ్రామాలలో ప్రజలకు త్రాగునీటి సమస్యను తలెత్తకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ ద్వారా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. వేసవిలో జిల్లాలోని 917హ్యాబిటేషన్లలో నివ సిస్తున్న 1,76,170 కుటుంబాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. . జిల్లాలో ఉన్న 1485 తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయాలని తెలిపారు. తాగునీటి సరఫరా అంశం అత్యంత కీలకమైనదని, క్షేత్రస్థాయిలో ప్రతి రోజూ పకడ్బందీగా పర్యవేక్షణ జరగాలని సూచించారు. మౌలిక సదుపాయాలు: బోర్ వెల్స్ మరమ్మతులు, ట్యాంకుల క్లీనింగ్ పనులను తక్షణమే పూర్తి చేయాలన్నారు. ఎక్కడైనా నీటి ఎద్దడి తలెత్తిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టా లని, అవసరమైన చోట చేతిపంపులు, బోరు మోటార్లు, పైజైన్ మరమ్మతులు సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. అవసరమైతే గ్రామపంచాయతీ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేపట్టాలని సూచించారు. మిషన్ భగీరథ ద్వారా నిర్ణీత పరిమాణంలో నీరు సరఫరా అవుతోందో లేదో మండల అధికా రులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు నిర్ధా రించుకోవాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తూ ఈ వేసవిలో ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ నీటి సమస్య తలెత్తకుండా నిబద్ధతతో పని చేయాలని సూచించారు. జిల్లా స్థాయి అధికారులు మారుమూల గ్రామాలను సందర్శించి వాస్తవ పరిస్థితిని తెలుసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని మిషన్ భగీరథ ఆ ర డ్బ్ల్యూ ఎ స్, మున్సిపల్ కమిషనర్ సమిష్టిగా పని చేయా లన్నారు. జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో వన్య ప్రాణులకు దప్పిక తీర్చేందుకు చర్యలు తీసు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఎఫ్.ఓ జోజి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య, మిషన్ భగీరథ ఇంట్రా గ్రిడ్ ఈ..ఈ సంపత్ కుమార్, గ్రిడ్ నాగభూ షణం, సంబంధిత మున్సిపల్ కమిషనర్స్, గ్రౌండ్ వాటర్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం



**మెదక్ ప్రతినిధి, మార్చి24:సిరి న్యూస్** ఇసుక అక్రమ రవాణా పై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆర్ఐ లక్ష్మణ్ ఆధ్వ ర్యంలో మంగళవారం పోలీస్, రెవిన్యూ శాఖలు సంయుక్తంగా మెరుపు దాడులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ మెదక్ పసుపులేరు వాగు దగ్గర గంగమ్మ గుడి, ఎల్లమ్మ గుడి పరిసరాల ప్రాంతములో అక్రమ ఇసుక రవాణా చేసే దారిని గుర్తించి అట్టి దారిని జేసీబీ తో త్రవ్వి మరియు అక్రమంగా నిలువ చేసిన 60 టన్నుల ఇసుకని గుర్తించి అట్టి ఇసుకని తిప్పర్ల ద్వారా మెదక్ లో ఉన్న ఇసుక బజార్ కు తరలించటం జరిగిందన్నారు.ఇసుక అక్రమ రవాణాను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ఆయన వెల్లడించారు. ఇసుక అక్రమ రవాణా అడ్డుకట్ట వేసేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామ న్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత రెవెన్యూ పోలీస్ యంత్రాంగం పాల్గొన్నారు.